

బీఆర్ఎస్‌లో చేరిన రాజారాం నగర్ కాలనీకి చెందిన వీరభద్ర సంఘం సభ్యులు

# అభివృద్ధి ప్రదాతకే మా మద్దతు

- **ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో పలువురి చేరిక**

ఆర్మూర్, నవంబర్8: మండలంలోని అంకాపూర్‌లో ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి నివాసంలో బుధవారం ఆర్మూర్ పట్టణం రాజరాంనగర్ కాలనీకి చెందిన వీర భద్ర సంఘం సభ్యులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్మూర్ పట్టణంలో కేసీఆర్ సర్కారు చేపట్టిన అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిచేలా కృషి చేస్తామని అన్నారు.

ఆర్మూర్‌టౌన్, నవంబర్8: పట్టణంలోని శాస్త్రీనగర్, ముగ్దుమ్ కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు గౌస్ తన 100 మంది అనుచరులతో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనను చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. గత పాలకులు 70 ఏండ్లలో చేయని అభివృద్ధి తొమ్మిదేండ్లలో కేసీఆర్ సర్కారు చేపట్టిందని అన్నారు.



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

## ఎమ్మెల్సీపై 'కవితా'భిమానం

ఖలీల్‌వాడీ, నవంబర్ 8: భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపడుతున్న సేవా కార్యక్రమాలను చూసి ముగ్ధుడైన కవి, డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బి. బాలయ్య కవిత రూపంలో కొనియాడారు. తెలంగాణ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతున్న తీరును వివరించారు. ఈ కవితను చదివిన ఎమ్మెల్సీ సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే బాలయ్యసార్‌ను కలుస్తానని పేర్కొన్నారు.



ఎమ్మెల్సీ కవిత

కవితమ్మ - నీకు జే జేలు!.. శతమానం భవతి
ఎన్నికలను సవాలుగా స్వీకరించి
ఎన్ని అడ్డంకులు అవాంతరాలు సృష్టించినా
'కూటమి' మాటలు తూటాలకు అధైర్యపడక
జాగృతికి మారుపేరైన 'కవితక్క' అలుపెరుగని పోరాట పటిమతో
అచంచల విశ్వాసంతో, అకుంఠిత దీక్షతో
అహర్నిషలు సంచరిస్తూ సంచలిస్తూ
సమయోచిత ప్రసంగాలు చేస్తూ
ఇందూరు జిల్లాలో 'అష్టదిగ్గజాలుగా' వెలిగే
ఎమ్మెల్యేల విజయానికి కారణమైన
'కవితక్క' కృషి అనితర సాధ్యం
అపూర్వం, అద్భుతం!
ఇందూరు రాజకీయ చైతన్యానికి 'కవికత్క' కరదీపిక!
సుందర ఇందూరు అభివృద్ధికి మార్గదర్శి!
ఇందూరే ఆమె - ఆమెయే ఇందూరు
ఆమె లేని ఇందూరును చూడలేము
'బతుకమ్మ'తో మా బతుకు - అమ్మవైనావు
అందుకో మా సురుచిర సుందర చందన సుమాంజలి!!

- బి. బాలయ్య, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్
సెల్: 9705060406,
మారుతీనగర్, నిజామాబాద్



# 'బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది'

నవీపేట, నవంబర్ 8: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగేపూర్ రాంరెడ్డి కుబుంబానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఇటీవల ఎన్.రాంరెడ్డి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. రాంరెడ్డి భార్య నాగేపూరం భారతి, కుమారులు లక్ష్మీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సోదరులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. రాంరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ మోస్రా కపిల భూంరెడ్డి మాతృమూర్తి మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బిడి దాస్, పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, పార్టీ సీనియర్ నాయకుడు తెడ్డు పోశెట్టి, రిటైర్డ్ ఏసీపీ బి.మనోహర్, పార్టీ నాయకులు ప్రదీప్‌రావు, రాము, సూరిబాబు, రాము ఉన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు, నాయకులు

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist.Nizamabad** agreed to accord Loan to Mohammed Azeemuddin S/o. Alhaj Mohammed, Aged 55 Yrs, Occ:Business, R/o.LBS Nagar, Bodhan Town and Mandal, Nizamabad (Dist) (Borrower/ Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

**SCHEDULE OF THE PROPERTY**

All that the existing Plot and RCC building South side part area bearing Mpl.No.1-4-318 lies in Sy.No.283 & 284 of Bodhan Tarfa Douthyal admeasuring 2920 Sq.fts or 324.44 Sq.Yds. or 271.26 Sq.Mtrs out of which RCC Build up area 1559.25 Sq.sts situated at Sharbathi Canal Road, Bodhan Town and Mandal, Nizamabad District, within the limits of Municipality, Bodhan, under the jurisdiction of Regn.Sub Dist. Bodhan and Regn.Dist. Nizamabad (Subject matter of the Regd.Sale Deed Document No.2628/2008, Executed on 08.03.2008). **BOUNDED BY: EAST:** Building of Sri Anthaiah, **WEST**: Combined Wall and House of Sri Ajaz, **SOUTH:** Sharbathi Canal boundary & 50'-0" wide Road, **NORTH:** Open plot of Nighar Sultana

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

## రెండు నామినేషన్లు దాఖలు

ఆర్మూర్ టౌన్, నవంబర్ 8: పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో బుధవారం రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా నారాయణ్‌పేట్ రాజేశ్, బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కేంద్ర రక్షణ శాఖ సహాయక మంత్రి అజయ్‌భట్‌తో కలిసి పైడి రాకేశ్ నామినేషన్‌ను వేశారు.

## ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేయాలి

నవీపేట, నవంబర్ 8: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ షకీల్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వొక్కెర్ల నర్సింగ్‌రావు కోరారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ మండల సీనియర్ నాయకులు తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్ కు మద్దతుగా బూత్ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని అన్నారు.

బోధన్ పట్టణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ షకీల్ ఆమేర్ నామినేషన్ కార్యక్రమం సందర్భంగా నిర్వహించనునన భారీ ర్యాలీకి మండలం నుంచి ప్రతి కార్యకర్త తరలిరావాలని బీఆర్స్ మండల అధ్యక్షుడు వి.నర్సింగ్‌రావు కోరారు. సమావేశంలో ఉప సర్పంచ్ కరిపె మల్లేశ్, మంత్రి సాయికుమార్‌గౌడ్, బి.సూరిబాబు, లోకం నర్సయ్య, ప్రదీప్‌రావు, గైని మోహన్, ఆడెపు అంజలి, మైనార్టీ నాయకులు ఆర్షద్, అజ్జూ, శ్యామ్, టేకు సాయిలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలి

మాక్లూర్, నవంబర్ 8: ఆర్మూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పార్టీ తరపున నామినేషన్‌ను గురువారం వేయనున్న సందర్భంగా మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బడుగు సత్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ హాజరవుతారని పేర్కొన్నారు.

## కేజీబీవీ తనిఖీ



కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో దుర్గాప్రసాద్

మాక్లూర్, నవంబర్8: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈవో దుర్గాప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, హాజరు పట్టికలను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థుల కోసం తయారు చేసిన ప్రత్యేక ప్రణాళికలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వెనుకబడిన విద్యార్థినుల కోసం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు. ఎస్సెస్సీ, ఇంటర్‌లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయినిలకు సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వో ప్రగతి పాల్గొన్నారు.